www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి వెలువడుతున్న సంచలన సమాచార దినపత్రిక 'సిద్దిపేట పవర్' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు అన్ని మండలాల్లో లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్: 9866338848

www.siddipetpower.com

సంపుటి: 01 | సంచిక: 09 | హైదరాబాద్ | సోమవారం | 31-03-2025 | పేజీలు: 08





# ఇది పేదల పథకం

2

ప్రతి పేదవాడు సన్న బియ్యం తినాలని ఈ పథకం తీసుకొచ్చామన్నారు

అద్భుతమైన పథకం రూపొందించిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు

సన్న బియ్యం పథకం చరిత్రలో మిగిలిపోతుంది

# ఈ ఏడాది కేసీఆర్ కు శుభసూచికమే

రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీఆర్ఎస్ దే విజయం

పంచాంగ కర్త శ్రీ రాజేశ్వర సిద్ధాంతి

తెలంగాణ భవన్ లో పంచాంగ శ్రవణం

కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు



2

## 'ఉగాది అంటే కష్టసుఖాల కలయిక'

రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్

# ప్రతి మహిళలో తల్లిని చూడాలి

బీజేపీ కార్యాలయంలో పంచాంగ శ్రవణం

ప్రపంచానికి దిశా నిర్దేశనం స్థాయిలో భారత్

ప్రతి మహిళలో తల్లిని చూడాలనే జ్ఞానం పెరుగుతుంది



2

ఎంఐఎంను గెలిపించడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్

# పోటీ చేయడం లేదు..

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తుంది



2



2

మావోయిస్టులను

# కగార్.. కంగారు పెట్టేస్తుందా..?

ఏడాది కాలంలో మావోయిస్టులకు పెద్ద ఎదురు దెబ్బలు

ఎక్కడ ఎప్పుడు ఎన్కౌంటర్ దిగిన పదుల సంఖ్యలో మావోలు మృతి

కేంద్ర మంత్రి బండి సంజయ్ పై

# మంత్రి సీతక్క ఫైర్

బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వడం లేదో బండి సంజయ్ చెప్పాలి

2013లో ఆహార భద్రత చట్టాన్ని తెచ్చింది కాంగ్రెస్



2

# ఆర్ఎస్ఎస్ ఒక మహావృక్షం



దేశ అజరామరమైన సంస్కృతికి ప్రతీక

ఆర్ఎస్ఎస్ వలంటీర్లు నిస్వార్థ సేవకులు

జాతీయ చైతన్యాన్ని కాపాడమే సంఘ ఆదర్శాలు

ప్రధాని అయ్యాక తొలిసారి ఆర్ఎస్ఎస్ హెడ్క్వార్టర్స్కు మోదీ

అంబేద్కర్ 'దీక్షభూమి'ని సైతం సందర్శించిన ప్రధాని

ఈ నేల సామాజిక న్యాయానికి చిహ్నమంటూ పొగడ్తలు

అభివృద్ధి కార్యక్రమాల కోసం నాగ్పూర్లో మోదీ పర్యటన

02

# ఈ ఏడాది కేసీఆర్ కు శుభసూచికమే

- రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీఆర్ఎస్ దే విజయం
- పంచాంగ కర్త శ్రీ రాజేశ్వర సిద్ధాంతి
- తెలంగాణ భవన్ లో పంచాంగ శ్రవణం
- కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు



**హైదరాబాద్ మార్చి 30(సిద్దిపేట పవర్):**

రాష్ట్రంలో ఈ సంవత్సరం ఏ ఎన్నిక జరిగినా బీఆర్ఎస్‌దే విజయమని పంచాంగకర్త శ్రీ రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. కేసీఆర్‌కు ఈ ఏడాది సానుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజేశ్వర సిద్ధాంతి పంచాంగ శ్రవణం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ది కర్కాటక రాశి అని రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. ఈ రాశికి ఆదాయం 8, వ్యయం 2, రాజపూజ్యం 7, అవమానం 3 ఉందన్నారు. ఆశ్లేష నక్షత్రం, కర్కాటక రాశిలో కేసీఆర్ జన్మించారని.. మేష లగ్నం, బృహస్పతి ద్వితీయ స్థానంలో, శనైశ్చరుడు ఉచ్ఛ స్థానంలో ఉన్నాడని చెప్పారు. బృహస్పతి వ్యయంలో ఉన్నప్పటికీ అష్టమ స్థానంలో ఉన్న శనైశ్చరుడి ఇబ్బంది పోతుందని అన్నారు. ఫలితంగా కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ ఏడాది మళ్లీ ముఖ్యమంత్రిగా పట్టం పట్టడానికి అవకాశం ఉందని అన్నారు

బీఆర్ఎస్ పార్టీది ధనుస్సు రాశి అని చెప్పారు. ఈ ఏడాది పార్టీపై మీడియా దుష్ప్రచారం చేసే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి బీఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిది కన్యా రాశి అని చెప్పారు. ఈ రాశికి ఆదాయం 14, వ్యయం 2 రాజపూజ్యం 6, అవమానం 6గా ఉంటుందని తెలిపారు. అయితే ఇన్ని రోజులు మంచి స్థితిలో ఉన్న బృహస్పతి మే 14 రోజున స్థాన చలనం చెందుతాడని చెప్పారు. అప్పటి నుంచి పదవీ గండాలు ఎక్కువయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

# ఆర్ఎస్ఎస్ ఒక మహావృక్షం

- దేశ అజరామరమైన సంస్కృతికి ప్రతీక
- ఆర్ఎస్ఎస్ వలంటీర్లు నిస్వార్థ సేవకులు
- జాతీయ చైతన్యాన్ని కాపాడమే సంఘ్ ఆదర్శాలు
- ప్రధాని అయ్యాక తొలిసారి ఆర్ఎస్ఎస్ హెడ్‌క్వార్టర్స్‌కు మోదీ
- అంబేద్కర్ 'దీక్షభూమి'ని సైతం సందర్శించిన ప్రధాని
- ఈ నేల సామాజిక న్యాయానికి చిహ్నమంటూ పొగడ్తలు
- అభివృద్ధి కార్యక్రమాల కోసం నాగ్‌పూర్‌లో మోదీ పర్యటన

**నాగ్‌పూర్ మార్చి 30(సిద్దిపేట పవర్):**

దేశ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన 11 ఏళ్ల తర్వాత తొలిసారి ఆదివారం నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని నరేంద్ర మోదీ సందర్శించారు. మరణమంటూ లేని భారతదేశ సంస్కృతికి ప్రతీక అని, ఒక మహావృక్షం లాంటిదని ఆర్ఎస్ఎస్‌ను ఈ సందర్భంగా మోదీ అభివర్ణించారు. బీజీ షెడ్యూల్ మధ్య ఆదివారం తెల్లవారుజామున ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన ఆయన, సంఘ్ వ్యవస్థాపక పితామహుడైన డాక్టర్ హెడ్గేవార్ స్మృతి మందిర్‌ను సందర్శించి నివాళులు అర్పించారు. ఆర్ఎస్ఎస్ మాజీ చీఫ్ మాధవ్‌రావు గోల్వాల్కర్ పేరు మీద నిర్మించ తలపెట్టిన 'మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్'కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఐ ఇన్‌స్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటర్ విస్తరణలో భాగంగా దీనిని నిర్మిస్తున్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1956లో బౌద్ధమతం స్వీకరించిన స్థలం 'దీక్షభూమి'ని కూడా ఆయన సందర్శించారు. కాగా, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన రెండవ సిట్టింగ్ ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ నిలిచారు. అంతకుముందు అటల్ బిహారీ వాజ్‌పేయి 2000వ సంవత్సరంలో ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు.

**ఆర్ఎస్ఎస్ ఒక మహావృక్షం**

మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్‌కు శంకుస్థాపన తర్వాత మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ ఆర్ఎస్ఎస్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ఆర్ఎస్ఎస్‌కు చెందిన స్వచ్ఛంద సేవకులు అని కొనియాడారు. దేశంలోని వివిధ రంగాలలో, ప్రాంతాలలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని మెచ్చుకున్నారు. ''భారతదేశ అజరామరమైన సంస్కృతి, ఆధునికీకరణ ప్రతీక ఆర్ఎస్ఎస్. సంఘ్ ఒక మహావృక్షం. జాతీయ చైతన్యాన్ని కాపాడమే ఆర్ఎస్ఎస్ ఆదర్శాలు, సూత్రాలు. ఈ మహావృక్షం సాధారణమైనది కాదు. సేవకు పర్యాయపదం. గత 100 ఏళ్లలో సంఘటన్, సమర్పణ్‌తో ఆర్ఎస్ఎస్ చేసిన 'తపస్య' ఫలితాలు చూపింది. దేశం 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో దేశం ముందుకెళుతోంది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన 100 ఏళ్ల తర్వాత, ఆర్ఎస్ఎస్ మరో మైలురాయిలోకి అడుగుపెడుతుంది. 2025 నుంచి 2047 మధ్య కాలం దేశానికి ఎంతో ముఖ్యమైనది. ఎందుకంటే పెద్ద లక్ష్యాలు మన ముందు ఉన్నాయి. తదుపరి 1,000 సంవత్సరాల అభివృద్ధి, ప్రగతికి మనం పునాది రాయి వేయాలి'' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశం ఈ ఏడాది 75 రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జరుపుకుంటోందని, ఆర్ఎస్ఎస్ 100వ వార్షిక ఏడాదిని జరుపుకుంటోందని మోదీ ప్రస్తావించారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన భగవత్ మాట్లాడుతూ, మాధవ్ నేత్రాలయం అనేక సంవత్సరాలుగా ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందని అన్నారు. ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న నిస్వార్థ సేవ అనే సిద్ధాంతం నుంచి ప్రేరణగా పొంది ఈ ఇన్‌స్టిట్యూట్‌ను నడిపిస్తున్నట్టు ఆయన వ్యాఖ్యానించారు.



**దీక్షభూమి.. సామాజిక న్యాయానికి ప్రతీక**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బౌద్ధమతం స్వీకరించిన 'దీక్షభూమి'ని సందర్శించిన మోదీ, ఈ నేల సామాజిక న్యాయానికి, అణగారిన వర్గాలకు సాధికారతకు చిహ్నమని అభివర్ణించారు. అంబేద్కర్ కలలుగన్న భారతదేశాన్ని సాకారం చేసుకోవడానికి మరింత కష్టపడి పనిచేయడానికి ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. అభివృద్ధి చెందిన, సమగ్రమైన భారతదేశాన్ని నిర్మించడమే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని మోదీ అన్నారు. దీక్షభూమిలోని అంబేద్కర్ స్థూపానికి మోదీ నివాళులు అర్పించారు. సందర్శకుల డైరీలో హిందీలో మోదీ తన సందేశాన్ని రావారు. నాగ్‌పూర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు సంబంధించిన పంచతీర్థాలలో ఒకటైన దీక్షభూమిని సందర్శించే అవకాశం లభించడం తనకు లభించడం చాలా ఆనందంగా ఉందని మోదీ వ్యాఖ్యానించారు. ఇక్కడి పవిత్ర వాతావరణంలో అంబేద్కర్ చాటి చెప్పిన సామాజిక సామరస్యం, సమానత్వం, న్యాయం అనే సూత్రాలను అనుభూతి చెందవచ్చని అన్నారు. కాగా, 2017లో తొలిసారి దీక్షభూమిని ప్రధాని మోదీ సందర్శించారు. కాగా, నాగ్‌పూర్‌లోని సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్‌కు చెందిన మందుగుండు సామగ్రి సౌకర్యాన్ని కూడా మోదీ సందర్శించారు. ఆయుధరహిత వైమానిక వాహనాల ఎయిర్‌స్ట్రిప్, మందుగుండు సామగ్రిని పరీక్షించే సౌకర్యాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధాని మోదీ వెంట మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఉన్నారు.

# ఎంఐఎంను గెలిపించడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ చేయడం లేదు..

- హైదారాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తుంది



**హైదరాబాద్ మార్చి 30(సిద్దిపేట పవర్):**

హైదారాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. మజ్లిస్ ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీకి వెనుకంజ వేస్తున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ కు అత్యధిక మంది కార్పొరేటర్లున్నా ఎందుకు పోటీ చేయడం లేదు? అని ప్రశ్నించారు. జీహెచ్ఎంసీలో బీజేపీకి సరిపడా బలం లేకపోయినా లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నామని తెలిపారు. మజ్లిస్ ను గెలిపించేందుకు కాంగ్రెస్ పోటీకి దూరంగా ఉండాలనుకుంటోందని అన్నారు. దమ్ముంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను నిలబెట్టి వేర్వేరుగా పోటీ చేయాలని బండి సంజయ్ సవాల్ విసిరారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ పై


# మంత్రి సీతక్క ఫైర్

- బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వడం లేదో బండి సంజయ్ చెప్పాలి
- 2013లో ఆహార భద్రత
- చట్టాన్ని తెచ్చిందే కాంగ్రెస్

**హైదరాబాద్ మార్చి 30(సిద్దిపేట పవర్):**


కేంద్ర మంత్రి బండి సంజయ్ పై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 12 ఏళ్లలో సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన ఎందుకు రాలేదో బండి సంజయ్ చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణలో నరేంద్ర మోదీ ఫోటో పెట్టాలన్న బండి సంజయ్ బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని సీతక్క అన్నారు. 2013లో ఆహార భద్రత చట్టాన్ని తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని సీతక్క స్పష్టం చేశారు. బండి సంజయ్ కి గుర్తింపు సమస్య ఉంది. కాంగ్రెస్ పార్టీని తిడితే గుర్తింపు వస్తుందని బండి సంజయ్ ఆలోచన అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని బీజేపీ చూస్తుంది. ప్రజలకు తినడానికి లేని రోజుల నుండి.. ఈరోజు సన్నబియ్యం ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని సీతక్క వెల్లడించారు.





# 'ఉగాది అంటే కష్టసుఖాల కలయిక

- రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



**హైదరాబాద్ మార్చి 30(సిద్దిపేట పవర్ ):** తెలంగాణ రాష్ట్రంలో ఊరూర శ్రీ విశ్వావసు నామ ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఆశలు కోటి ఆకాంక్షలతో మొదలైన శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలందరికీ సకల విజయాలు కలగాలని కేటీఆర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఉగాది అంటే షడ్రుచుల వేడుక, ఉగాది అంటే కష్టసుఖాల కలయిక. ఉగాది అంటే పంచాంగ శ్రవణాలు.. ఉగాది అంటే తరాలు మారినా.. తరగని సంప్రదాయాలు.. ప్రతి ఒక్కరి జీవితంలో ఎదురయ్యే.. ఆటుపోట్లను సమానంగా స్వీకరించాలనే తాత్వికతను బోధించే గొప్ప పండుగ.. మన ఉగాది కొత్త ఆశలు.. కోటి ఆకాంక్షలతో.. మొదలైన శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో సకల విజయాలు కలగాలని కోరుకుంటూ.. రాష్ట్ర ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులందరికీ.. హృదయపూర్వకంగా ఉగాది పండుగ శుభాకాంక్షలు జై తెలంగాణ అంటూ కేటీఆర్ రాసుకొచ్చారు.

# ఇది పేదల పథకం

- ప్రతి పేదవాడు సన్న బియ్యం తినాలని ఈ పథకం తీసుకొచ్చామన్నారు
- అద్భుతమైన పథకం రూపొంచించిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు
- సన్న బియ్యం పథకం చరిత్రలో మిగిలిపోతుంది



**హైదరాబాద్ మార్చి 30(సిద్దిపేట పవర్):**

తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రతి పేదవాడు సన్న బియ్యం తినాలని ఈ పథకం తీసుకొచ్చామన్నారు. అద్భుతమైన పథకం రూపొంచించిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు.. భూమి కోసం భుక్తి కోసం పోరాటం చేసిన చరిత్ర ఉమ్మడి నల్లగొండ జిల్లాది.. పౌరుషాల గడ్డ నల్లగొండ జిల్లా.. ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పినట్టే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చారు.

నల్లగొండ జిల్లా తీర్పు, ప్రజా తీర్పుగా గుర్తిస్తారు. 25 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది, ఇందిరమ్మది.. రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న దొడ్డు బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఆ బియ్యాన్ని 10 రూపాయలకు అమ్ముకుంటున్నారు.. మిల్లర్లు ఆ బియ్యాన్ని కొని ప్రభుత్వానికీ అమ్ముతున్నారు.. మిల్లర్ల మాఫియా చేతుల్లోకి దొడ్డు బియ్యం వెళ్ళడం వల్ల 10 వేల కోట్ల నష్టం జరుగుతుంది.. మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించటం లేదు.. ఆహార భద్రత చట్టాన్ని పకడ్బందిగా అమలు చేస్తాం.. బీఆర్ఎస్ ఎందుకు సన్న బియ్యం ఇవ్వలేకపోయింది.. కేసీఆర్ తన ఫామ్ హౌస్ లో వరి సాగు చేసి.. రాష్ట్ర ప్రజలను మాత్రం వరి సాగు వద్దు అన్నారు.. సన్న బియ్యం పథకం చరిత్రలో మిగిలిపోతుంది.

ఎవర సీఎంగా ఉన్నా, ఏ ప్రభుత్వం వచ్చినా సన్న బియ్యం పథకం ఆపలేరు. రాష్ట్రంలో అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం..10ఏళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ SLBC నీ నిర్లక్ష్యం చేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జానారెడ్డి కొట్లాడితె slbc ప్రాజెక్ట్ వచ్చింది.. నల్లగొండ జిల్లా మీద కోపంతోనే జిల్లా సాగు నీటినీ నిర్లక్ష్యం చేశారు.. కాళేశ్వరం ప్రపంచంలో 8వ వింత కాదు.. ఏకైక వింత.. మీకు ఉరి వేసినా తప్పులేదు.. నా సంకల్పం మంచిది కాబట్టి నా జిల్లా ప్రజలు ఆశీర్వదించారు.. ప్రజలు mp గా గెలిపించాను___ Pcc అధ్యక్షుడిని అయ్యాను.. రైతుల గుండెల్లో ఇందిరమ్మ, సోనియమ్మ పేరు నిలిచిపోయేలా పని చేస్తాం.. ఉత్తమ్ అడిగినవి అన్ని మంజూరు చేస్తామని సీఎం రేవంత్ వెల్లడించారు.

# ప్రతి మహిళలో తల్లిని చూడాలి

- బీజేపీ కార్యాలయంలో పంచాంగ శ్రవణం
- ప్రపంచానికి దిశా నిర్దేశనం స్థాయిలో భారత్
- ప్రతి మహిళలో తల్లిని చూడాలనే జ్ఞానం పెరుగుతుంది



**హైదరాబాద్ మార్చి 30(సిద్దిపేట పవర్):**

బీజేపీ కార్యాలయంలో సూర్యనారాయణ మూర్తి పంచాంగ శ్రవణం చేశారు. ప్రపంచానికి దిశా నిర్దేశనం చేసే శక్తి భారత దేశానికే ఉందన్నారు. ప్రతి మహిళలో తల్లిని చూడాలనే జ్ఞానం అందరిలో పెరుగుతుందని తెలిపారు. ప్రభలమైన మార్పులు దేశంలో చోటు చేస్కోబోతున్నాయని.. పాడి పంటలతో దేశం, ప్రతి గ్రామం పరిడవిల్లుతుందని చెప్పారు. కాంతిని పూజించడంలో ఆనందించేవారు భారతీయులని.. భారతదేశాన్ని రక్షించే రాజకీయ పక్షం బీజేపీ అని వెల్లడించారు. భారతీయ జనతా పార్టీలో భా అంటే కాంతి అన్నారు.. ప్రపంచ దేశాల్లో పెద్ద పెద్ద ప్రమాదాలు వస్తున్నాయని హెచ్చరించారు. అలాంటి వాటన్నింటిని చెప్పే చిన్న పుస్తకమే పంచాంగమని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలకు దిశానిర్దేశం చేసే శక్తి భారత్ కే ఉందన్నారు.. జూలై చివర, ఆగస్టులలో విశేష వర్షాలు కురుస్తాయి వెల్లడించారు. వర్షాలు కురిసి ప్రతి గ్రామం సస్యశ్యామలంగా ఉంటాయని.. కొద్దిపాటి ఇబ్బందులు విద్యార్థులకు వస్తాయన్నారు. జూన్, జులై, నవంబర్, డిసెంబర్, జనవరి నెలలతో పాటు ఫిబ్రవరి 17 వరకు ముహూర్తాలు ఉండవని చెప్పారు. మహిళలకు ఈ ఏడాది బీజేపీ పెద్దపీట వేస్తుందని.. ప్రపంచ దేశాలకు భారత్ దేవాలయం అవుతుందని సూర్యనారాయణ మూర్తి వెల్లడించారు.

పంచాంగ శ్రవణం కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. "సూర్యనారాయణ మూర్తి పంచాంగ పఠనం విన్నాం. హిందువుల ప్రతి పండుగలో సైన్స్ ఉంటుంది, సందేశం ఉంటుంది. కులాలకు అతీతంగా, ధనిక పేద తేడా లేకుండా అందరూ సంతోషంగా జరుపుకుంటాం. వచ్చే ఉగాది వరకు దేశం మరింత సస్యశ్యామలం కావాలని, దేశ ప్రతిష్ఠ మరింత పెరగాలని, మోదీ నాయకత్వంలో అన్ని రంగాల్లో దేశం ముందుకు వెళ్ళాలని, ప్రకృతి వైపరీత్యాలు లేకుండా ఉండాలని కోరుకుంటున్న.. బీజేపీ నీ మరింత పటిష్ఠం చేసుకోవడానికి ప్రతిజ్ఞ తీసుకోవాలి. రాష్ట్ర, జాతీయ కమిటీ లు త్వరలోనే వస్తాయి.. బీజేపీ ఇంకా విస్తరించాల్సిన అవసరం ఉంది." అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలందరికీ బీజేపీ, మోదీ తరపున ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## మావోయిస్టులను కగార్..

# కంగారు పెట్టేస్తుందా..?


- ఏడాది కాలంలో మావోయిస్టులకు పెద్ద ఎదురు దెబ్బలు
- ఎక్కడ ఎప్పుడు ఎన్కౌంటర్ దిగిన పదుల సంఖ్యలో మావోలు మృతి

**నేషనల్ బ్యూరో, మార్చి 30(సిద్దిపేట పవర్):**

దండకారణ్యంలో ఏం జరుగుతుంది.. దండకారణ్యం మొత్తాన్ని కూడా భద్రతా బలగాలు ఖాళీ చేయిస్తున్నాయా.. మావోయిస్టుల పట్టు బిగిస్తున్నారా లేక సడలిస్తున్నారా అర్థం కాని పరిస్థితి.. దండకారణ్యం మొత్తం కూడా ఇప్పుడు భద్రత బలగాల చేతుల్లోకి వెళ్ళిపోతుందా? దండకారణ్యం భూభాగంలోకి అడుగుపెట్టడానికే జంకిన బలగాలు ..ఇప్పుడు దాన్ని స్వాధీనం చేసుకోబోతున్నాయా___ దండకారణ్యంలో ఎందుకు మావోయిస్టు పట్టు కోల్పోతున్నారు.. అసలు దండకారణ్యంలో ఏం జరుగుతుంది ..ఏడాది కాలంలో మావోయిస్టులు పూర్తిగా పట్టుకోల్పోయారా? ఏడాది కాలంలో మావోయిస్టులకు పెద్ద ఎదురు దెబ్బలు తగిలాయి..

ఎక్కడ ఎప్పుడు ఎన్కౌంటర్ దిగిన పదుల సంఖ్యలో మావోలు మృతి చెందుతున్నారూ.. చత్తీస్గడ్, మహారాష్ట్ర, ఒడిస్సా సరిహద్దు ప్రాంతాల్లో జరుగుతున్న ఎన్కౌంటర్లలో భారీ ఎత్తున మావోయిస్టు నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. ఈ సంవత్సరం జూలై నాటికి మావోయిస్టులను దండకారణ్యం నుంచి కాళీ చేయిస్తామని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది ..ఆ దిశలో కేంద్ర ప్రభుత్వం సక్సెస్ అయ్యిందా.. అసలు ఆపరేషన్ కగార్ ఏం చేస్తుంది? మావోయిస్టులను కగార్ ..కంగారు పెట్టేస్తుందా ఇలాంటి ప్రశ్నలకు జవాబులు లేవు కానీ మావోయిస్టు మాత్రం కోలుకోలేని విధంగా దెబ్బతింటున్నారు..

మావోయిస్టులకు అత్యంత పట్టు ఉన్న ప్రాంతం దండకారణ్యం.. ఈ ప్రాంతంలోకి పోలీసులు భద్రత బలగాలు వెళ్లాలంటే చాలా యాతన పడాల్సి వచ్చేది..



చివరికి దండకారణ్యం కొంత భాగం ఉన్న ఆంధ్ర, తెలంగాణ ప్రాంతంలో పోలీసులు ఆమెరకు సక్సెస్ అయ్యారు.. దండకారణ్య అడుగు భాగంలో ఉన్న ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల నుంచి మావోయిస్టును పూర్తిస్థాయిలో ఏరి వేశారు.. ఈ ప్రాంతం నుంచి మావోయిస్టును తరిమి వేశారు.. మళ్ళీ ఈ ప్రాంతంలోకి రాకుండా అక్కడ విపరీతమైన అభివృద్ధి పనులు చేసి పెట్టారు. అయితే ఇప్పుడు చత్తీస్ ఘడ్ లోని బీజాపూర్ సుకుమా ఒడిస్సా లోని రాయపూర్ కి అతి సమీపంలో మావోయిస్టు క్యాంపులు విపరీతంగా ఉన్నాయి.

అయితే ఆపరేషన్ కగార్ లో భాగంగా మావోయిస్టును ఏడాది జూలై లోపు పూర్తిస్థాయిలో ఏరివేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.. ఈ నేపథ్యంలోనే పెద్ద ఎత్తున భద్రతా బలగాలను మోహరించింది.. మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకోవాలన్న కృత నిశ్చయంతో భద్రతా బలగాలు ముందుకు సాగుతున్నాయి ..ఒకప్పుడు మావోయిస్టులకు అత్యంత పట్టున్న ఈ ప్రాంతంలో ఇప్పుడు భద్రతాబలగాలు పాగా వేశాయి.. మావోయిస్టులు ఎటు వెళ్లడానికి ప్రయత్నం చేసిన కూడా భద్రత బలగాలకు చిక్కిపోతున్నారు.. అటవీ ప్రాంతం నుంచి బయటికి వెళ్లే ప్రయత్నం చేస్తుంటే ఎన్కౌంటర్లు జరుగుతున్నాయి.. ఈ ఎదురుకాల్పులో మావోయిస్టులు ప్రత్యేక పరిస్థితులను ఎదురుకోవాల్సి వస్తుంది.

గత సంవత్సరకాలంలో ఎక్కడ ఎప్పుడు ఎన్కౌంటర్ జరిగిన అక్కడ పదుల సంఖ్యలో మావోయిస్టులు చనిపోతున్నారు.. కనీసం 10 నుంచి 30 మంది మావోయిస్టులు భద్రతా బలగాల చేతుల్లో మృత్యువాత పడుతున్నారు. ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 90 రోజుల్లో 100 మంది మావోయిస్టులు చనిపోయారు.. ఇది చరిత్రలో ఎప్పుడు జరగని కనీ, విని రీతిలో ఎన్కౌంటర్లో మావోయిస్టులకు ప్రాణ నష్టం జరిగింది.. ఇంతటి భారీ నష్టాన్ని మావోయిస్టులు ఎప్పుడు కూడా చూడలేదు. అయితే మావోయిస్టు మరోవైపు మావోయిస్టులనేతలు కూడా మృత్యువాత పడుతున్నారు ఈ మూడు నెలల కాలంలో జరిగిన భారీ ఎన్కౌంటర్లో మావోయిస్టు అగ్రనేతలను కోల్పోవలసి వచ్చింది.



# ఈద్గాల వద్ద పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు: ఎస్పీ జానకి

**మహబూబ్ నగర్ మార్చి 30(సిద్దిపేట పవర్ ):** సోమవారం నిర్వహించనున్న రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద భద్రతా ఏర్పాట్లను పకడ్బంధీగా అమలు చేస్తున్నామని జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ డి.జానకి తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి ఆమె పోలీస్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేసి మాట్లాడారు. పోలీసులు 24 గంటలు విధుల్లో ఉంటారని, ప్రజలు ఆందోళనలకు గురికావద్దని తెలిపారు. ముఖ్యంగా పండుగ సందర్భంగా నమాజులు నిర్వహించే ఈద్గాల వద్ద అదనపు పోలీస్ బలగాలు మోహరించామని తెలిపారు. ట్రాఫిక్ కట్టడి, హంగామా లేని పండుగను జరుపుకునేందుకు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామన్నారు. సీసీ టీవి కెమోరాలతో పర్యవేక్షణ, క్యూఆర్టీ(క్విక్ రియాక్షన్ టీమ్స్), మున్సిపల్, రెవెన్యూ అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ కంట్రోల్ రూంను సంప్రదించాలని ఆమె ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# మంచు కొండల్లో సిద్దిపేట అన్న ప్రసాదం...

- మానవ సేవయే...మాధవ సేవ...!!
- అన్ని ధానాల కన్నా గొప్పది అన్నదానం..!
- కేదారినాథ్ యాత్రికులకు అన్నదానం చేయడం అభినందనియం....
- మే 2వ తేదీ నుండి కేదార్ నాథ్ లో అన్నదాన కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.



**సిద్దిపేట పవర్:**మానవ సేవయే... మాధవ సేవా..! , అన్ని ధానాల కన్నా గొప్ప దానం అన్నదానం అని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. సిద్దిపేట కేదారినాథ్ సేవా సమితి ఆధ్వర్యంలో కేదారినాథ్ లో యాత్రలో ఉండే భక్తులకు మే 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న అన్నదానం కార్యక్రమం లో భాగంగా ఈరోజు సిద్దిపేట క్యాంప్ కార్యాలయం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు కరపత్రాన్ని ఆవిష్కరించారు.. సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట అంటే సేవా కార్యక్రమాలను అందిపుచ్చుకున్న ప్రాంతం అని.. దేశంలో చార్ ధామ్ యాత్రలో అమర్ నాథ్, కేదారినాథ్ యాత్రలు ప్రత్యేక మైనవి అని..అలాంటి యాత్రకు వెళ్లే భక్తులకు అక్కడ భోజనం పెట్టె అదృష్టం సిద్దిపేట ప్రజలకు, కేదారినాథ్ సేవ సమితి కి కలిగిందన్నారు.. అమర్ నాథ్ వెళ్లే యాత్రికులకు, ఇప్పుడు కేదారినాథ్ వెళ్లే భక్తులకు ఇలాంటి సౌకర్యం అంత దూరంలో ఏర్పాటు చేయడం అభినందనియం అని.. సేవ అలాంటి క్షేత్రాలలో భక్తులకు సేవ చేయడం అంటే భగవంతునికి సేవ చేయడం అని..మానవ సేవయే.. మాధవ సేవ అని ఈ సందర్భంగా అన్నారు.. అమర్ నాథ్ సేవ సమితి...కేదారినాథ్ సేవ సమితి సభ్యులు సామాజిక సేవ. ఆధ్యాత్మిక సేవలో భాగస్వామ్యం కావడం సంతోషకరామన్నారు.. మే 2 వ తేదీన కేదార్ నాథ్ లో సిద్దిపేట అన్న ప్రసాదం అక్కడ భక్తులకు అందుబాటులో ఉంటుందన్నారు.. ఈ నేపథ్యంలో లో ఈ నెల 25 వ తేదీన శరబెశ్వర ఆలయం లో కేదార్ నాథ్ కు అహర పదార్థాల వాహనం ప్రారంభం కానుందన్నారు.. ఈ కార్యక్రమం లో సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు..

## బీసీ రిజర్వేషన్లు 42 శాతం నుంచి 56 శాతానికి పెంచాలి

- బీఎస్పీ సెంట్రల్ కోఆర్డినేటర్ నిసాని రామచంద్రం డిమాండ్



**సిద్దిపేట, మార్చి 30** బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా బీఎస్పీ సెంట్రల్ కోఆర్డినేటర్ నిసాని రామచంద్రం హాజరై సిద్దిపేట ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను 46% నుండి 56 శాతానికి పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు బీసీల వ్యతిరేక పార్టీలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ దేశంలో మొట్టమొదటిసారి బీసీల రిజర్వేషన్ల కోసం పోరాడిన వ్యక్తి బిఎస్పీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సిరాం గారిని ఆ సందర్భంగా ఆయన తెలిపారు. దేశానికి సాయంత్రం వచ్చిన 40 సంవత్సరాల తర్వాత బీసీలకు రిజర్వేషన్లు అమలు అయ్యాయని ఆయన అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర బీఎస్పీ కార్యకర్తలతో సుమారు రోజు 15,000 మందితో సుమారు నెలరోజుల పాటు అప్పటి కేంద్ర ప్రభుత్వం విపీ సింగ్ పైన ఒత్తిడి తీసుకొచ్చి బీసీలకు రిజర్వేషన్లు తీసుకొచ్చిన వ్యక్తి వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరా అని వారు తెలిపారు. బీసీల పక్షపాతిగా ఉన్న ఏకైక పార్టీ బీఎస్పీ పార్టీ మాత్రమే అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే సంతు నారాయణ సాహూ మహారాజ్ అంబేద్కర్ గార్ల ఆలోచన విధాన్ని ముందుకు తీసుకుపోవడమే బహుజన్ సమాజ్ పార్టీ లక్ష్యమని సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకట్ , జిల్లా అధ్యక్షుడు కటికల ఓం ప్రకాష్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల మల్లేశం ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్ జిల్లా కార్యదర్శి కొండన్నల నరేష్ , జిల్లా ఈసీ మెంబర్ గజ్జల తిరుపతి మౌర్య సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్ ,అసెంబ్లీ ఇన్చార్జి పంగబాబు , హుస్నాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు వేల్పుల రాజు ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, దుబ్బాక అసెంబ్లీ అధ్యక్షుడు పోతారం రాజు, చార్జ్ మోత నర్సింలు, గజ్వేల్ అసెంబ్లీ అధ్యక్షుడు చంద్రం నాయకకులు సంపత్ , బాబు, ప్రసాద్, దెబ్బేట యాదగిరి, రవీందర్ ,కిరణ్, నాగరాజు ఖాతా మహేష్ బాబు ఆశ ని కనక ప్రసాద యాదారి నర్సింలు స్థానిక బిఎస్పి నాయకులు పాల్గొన్నారు

## కాళేశ్వరం నీళ్లతో కరువును ప్రాలదోలం...

- కాళేశ్వరం జలాల పుణ్యం తో నియోజకవర్గం లో యాసంగి పంటకు లక్ష ఎకరాలు సాగు నీరు..
- కొండేంగుల కుంట శ్రీ పెద్దమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.

**సిద్దిపేట పవర్:** సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం లోని మైలారం కొండేంగుల గుంట లో శ్రీ పెద్దమ్మ దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా హరీష్ రావు గారికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.. హరీష్‌రావు మాట్లాడుతు అమ్మవారి దయతో ఆలయంకు అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని, ఈ ప్రాంతం కరువు తో ఉండేది.. కాళేశ్వరం జలాలతో కరవు ను పాలద్రోలామన్నారు.. సిద్దిపేట నియోజకవర్గం లో ఈ యాసంగి లక్ష ఎకరాలకు సాగు నీరు ఇచ్చామంటే కాళేశ్వరం పుణ్యమని చెప్పారు.. పెద్దమ్మ ఆశీస్సులు మన అందరి పైన ఉండాలని, పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు..




## విశ్వావసు.. విజయోస్తు..

- పలు ఆలయాల్లో పంచాంగ శ్రవణం.. ప్రత్యేక పూజలు

**సిద్దిపేట పవర్:**ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా నూతన తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ వేడుకలను ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. చేర్యాల పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలోని ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త ఆధ్వర్యంలో వేద పండితులైన దేశపతి చైతన్య చే పంచాంగం క్లుప్తంగా చదివి వినిపించారు. హాజరైన భక్తులకు షడ్రుచులతో కుడిన ఉగాది పచ్చడి, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గుప్త మాట్లాడుతూ.. సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రాజెక్టులు నీటితో కళకళలాడాలని, పంటలు బాగా పండాలని, రైతులు క్షేమంగా ఉండాలని కోరారు. మన దేశ సంస్కృతి చాలా గొప్పదని, మన సంప్రదాయాల వెనుక ధర్మం, మర్మం కలిగి ఉన్నాయన్నారు. చివరలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు వేద పండితులను శాలువాతో సన్మానించి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో ఉగాది వేడుకలు

- రేవంత్ రెడ్డి పాలన ను దేవుళ్ళు ఆశిర్వదిస్తున్నారు.#
- సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ



**సిద్దిపేట పవర్:**రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పాలన ను దేవుళ్ళు సైతం ఆశీర్వదిస్తున్నారని, తెలుగు నూతన విశ్వాస నామ సంవత్సర ఉగాది పంచాంగంలో ఈ సంవత్సరం పంటలు సమృద్ధిగా పండి రైతులు సంతోషంగా ఉంటారని ఉండటమే అందుకు నిదర్శనం అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. ఆదివారం ఉగాది నూతన సంవత్సర వేడుకలను సిద్దిపేట పట్టణంలోని క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పూజా కార్యక్రమాల, అనంతరం ఉగాది పంచాంగాన్ని అందరికీ చదివి వినిపించగా, ఈ సంవత్సరం అంతా ప్రజలకు మంచే జరగనుందని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయి అని తెలిపారు. అనంతరం పూజల హరికృష్ణ మాట్లాడుతూ ఉగాది పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలని కోరారు. తమ ప్రభుత్వం పేదలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా ఒకటవ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డులు కలిగి ఉన్న పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. పేదలకు అండగా నిలవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంప మహేందర్ రావు,జీవన్ రెడ్డి, కాలీముద్దీన్,దాస అంజన్న,డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్ధం లక్ష్మి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి, కొత్త మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్,చెంది శ్రీనివాస్ ముదిరాజ్,భైరి సాయి,ఆలయ చైర్మన్ కరుణాకర్ భాగన్న,జనార్ధన్ రెడ్డి చిరంజీవి, కుమార స్వామి, మనోహర్ రెడ్డి, ఉప్పెరెట్ల సంతోష,బండి శివ,రమేష్,శ్రీకాంత్, పవన్, ప్రతాప్, వంశీ,నవీన్ ముదిరాజ్, లత రెడ్డి,రజని, సన 1తదితరులు పాల్గొన్నారు



## అడుగంటిన భూగర్భజలాలు.. పశువులకు మేతగా మూడెకరాల వరి పంట

**సిద్దిపేట పవర్** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో భూగర్భజలాలు అడుగంటిపోయి సాగునీరు కరువై రైతులు దిక్కుతోచని స్థితిలోకి వెళ్లిపోతున్నారు. సిద్దిపేట జిల్లాలో భూగర్భ జలాలు తీవ్రస్థాయిలో అడుగంటి పోతున్నాయి. సాగునీటి కోసం రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పంటను కాపాడుకోవడానికి ఎన్ని బోర్లు వేసినా నీరు రాకపోవడంతో.. వేసిన పంటలు పూర్తిగా చేతికి వచ్చే సమయంలో ఎండిపోతున్నాయి.పంట పొలాలకు సాగునీరు అందించే పిల్ల కాలువలు మధ్యలో ఆగిపోవడంతో రైతులకు నీళ్లు అందక వరి పంట పశువులకు మేతగా మారింది. ఇందులో భాగంగానే దౌల్తాబాద్ మండలంలోని ముబారస్ పూర్ గ్రామానికి చెందిన బొట్క తిరుపతి అనే రైతు తనకు ఉన్న మూడు ఎకరాల భూమిలో యాసంగి వరి సాగు చేశాడు. పంట చేతికొచ్చే సమయంలో నీళ్లు లేక పూర్తిగా ఎండిపోయింది. గత పది సంవత్సరాల నుండి ఎప్పుడు సాగునీళ్లకు కరువు రాలేదని. ప్రస్తుతం మళ్లీ సాగునీటి ఘోష వచ్చిందని రైతు తిరుపతి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకులు

**సిద్దిపేట పవర్:**జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్నా ముస్లిం సోదరులకు ఆదివారం రోజు సాయంత్రం కాశగుడిసెల గ్రామంలో జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు, మార్కెట్ డైరెక్టర్ తడక లింగమూర్తి ఆంధ్వర్యలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కాశ గుడిసెలలో ప్రతి ఇంటి సభ్యులందరూ పాలుగొని అల్లా కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో , మార్కెట్ డైరెక్టర్ బండారి కనకయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బూమని బాలరాజు మాజీ కొమురవెల్లి డైరెక్టర్ చిపుర్ భిక్షపతి,తాటికొండ వేణు,గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్ కె షరీఫ్, ఆకుల రాజు, సమీర్ ,కమల్ ఎక్రమోద్దీన్ సూర సంపత్,వెలగల రఘువీర్, జంబుల్ వెంకట్ రెడ్డి అనుముల రాజాశేకర్ రెడ్డి, కదుదూరి వీరయ్య అజ్జు తదితరులు పాల్గొన్నారు.



## ఈద్ ముబారక్...!!

- పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు...
- ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు
- అల్లా దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలి


**సిద్దిపేట పవర్:** ఈద్‌ఉల్‌ఫితర్ (పవిత్ర రంజాన్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు.ఈ పవిత్ర మాసం దీక్షలు , ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని పేర్కొన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. రంజాన్ పండగను అధికారికంగా ప్రకటించిన ఘనత కెసిఆర్ గారిది. ప్రతి యేటా పేద ముస్లింలకు తోప లు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం బి ఆర్ ఎస్ ప్రభుత్వమని గుర్తు చేశారు.. ముస్లిం సోదర సోదరీమణులు నెల రోజుల పాటు చేసిన ఉపవాస దిక్ష ఫలించి ఆ అల్లా దయతో రాష్ట్ర ప్రజలందరు బాగుండాలని కోరుకున్నారు...



## శ్రీ గుంటి మల్లికార్జున ఆలయం సన్నిధిలో అన్నసంతర్పణ కార్యక్రమం

**సిద్దిపేట పవర్:**నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామంలోనీ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం వద్ద ఉగాది పండుగ పురస్కరించుకొని స్వామివారికి అభిషేకం, బోనం, పట్నం, పలు పూజా కార్యక్రమంలు నిర్వహించి గ్రామస్తులందరికీ సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు గ్రామస్తులపై ఎల్లవేళలా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని సమృద్ధిగా వర్షాలు పడాలని స్వామి దయ వల్ల అందరు సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు పూజారులు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన అగ్నిప్రమాదం



**సిద్దిపేట పవర్:***చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో డాక్టర్ బొడ్డు శేఖర్ గారి ఇంట్లో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మంటలు లేచాయి, స్థానిక, మజీద్ దగ్గర ఉన్న జమీల్ అహ్మద్ ఇంకా కొందరు చిన్నారులు కలిసి ఆ ప్రమాదాన్ని ఆపేశారు, స్థానిక మాజీ సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి మరియు కొంతమంది గ్రామస్తులు కలిసి మంటలను ఆర్పారూ, చుట్టుపక్కల వాళ్ళు ఊపిరి పీల్చుకున్నారు, వరుసగా జరుగుతున్న అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండడానికి స్థానిక మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. అయితే ఎండాకాలం కాబట్టి మంటల ద్వారా వచ్చే అగ్నికి దూరంగా ఉంటూ పనులు చేసుకోవాలని అన్నారు. ఎండాకాలంలో అగ్నిని అదుపు చేయలేమని జాగ్రత్తగా చూసుకుంటూ పనులు చేసుకోవాలన్నారు ఫైర్ స్టేషన్ దూరంగా ఉండడం వలన ఇలాంటి ప్రమాదాలను అదుపు చేయలేకపోతున్నాం అన్నారు త్వరలో ఫైర్ స్టేషన్ ని ఏర్పాటు చేయాలని కోరుతూ కోరుకుంటున్నారు.

## కీర్తిశేషులు చల్లారం బాలవ్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

- కీర్తిశేషులు చల్లారం బాలవ్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**సిద్దిపేట పవర్:**ఉనంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోనీ రెడ్డి కాలనీలో కీర్తిశేషులు బాలవ్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎండాకాలం దృశ్య బాటసారుల సౌకర్యార్థం వారి కుమారులు చల్లారం పద్మారెడ్డి,చల్లారం సుధాకర్ రెడ్డి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లతకృష్ణ,మాజీ సర్పంచ్ మల్యాల నరసింహులు ,రెడ్డి సంగ అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి, రెడ్డి సంఘ సభ్యులు చల్లారం భూమిరెడ్డి, వల్లాద్రి నారాయణరెడ్డి గాల్ రెడ్డి , గోవర్ధన్ రెడ్డి, వెంకట్ రాజిరెడ్డి, గ్రామస్తులు పుట్ట పరశురాములు, పిల్లి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.